**ఉప రాష్ట్రపతి మొరొక్కో పర్యటన (మే 30-జూన్ 1, 2016)**

మే 26, 2016

మొరొక్కో ప్రభుత్వాధినేత, HE Mr. అబ్దెలీలాహ్ బెంకిరనే ఆహ్వానం మేరకు, గౌరవనీయులైన ఉప రాష్ట్రపతి, శ్రీ ఏం. హమీద్ అన్సారీ, శ్రీమతి సల్మా అన్సారీ తో పాటు, మే 30 నుండి జూన్ 1, 2016 వరకు మొరొక్కో లో పర్యటించనున్నారు. వారితో పాటు కెమికల్స్ మరియు ఫర్టిలైజర్స్ రాజ్య మంత్రి, శ్రీ హంస్రాజ్ గంగారామ్ అహిర్, నలుగురు పార్లమెంట్ సభ్యులు, ఉన్నతాధికారులు మరియు పత్రికారులు వెళ్తున్నారు.

రెండు దేశాల మధ్య వున్న స్నేహ సంబంధాలను మరింత ధృఢపరచాలని, ద్వైపాక్షిక ఆర్థిక సహకారాన్ని మరింత అభివృద్ధి చేసి దానిని మరింత విస్తృతం చేయాలని, ఇంకా ఇరు దేశాలకు ఆసక్తి వున్న అనేక సాధారణమైన అంశాలలో సహకారాన్ని మరియు భాగస్వామ్యాన్ని పెంచటానికి నూతన మార్గాలను అన్వేషించాలని ఈ పర్యటన యొక్క ఉద్దేశ్యం.

ఈ పర్యటనలో, గౌరవనీయులైన ఉప రాష్ట్రపతి హిస్ మేజేస్టీ కింగ్ ముహమ్మెద్ VI తో మరియు హిస్ ఎక్సెలెంసి ప్రధాన మంత్రి అబ్దెలీలాహ్ బెంకిరనే తో రబత్ లో చర్చలు జరుపుతారు. మొరొక్కో పార్లమెంట్ లోని రెండు సభల స్పీకర్లు మరియు మొరొక్కో విదేశాంగ మరియు సహకార మంత్రి ఉప రాష్ట్రపతిని వెళ్ళి కలుస్తారు. మొరొక్కో కు తన పర్యటనలోని రెండో భాగంలో, గౌరవనీయులైన ఉప రాష్ట్రపతి మర్రాకేష్ నగరాన్ని సందర్శిస్తారు అక్కడ వారికి మర్రాకేష్ గవర్నర్ అతిధ్యం ఇస్తారు.

ఉప రాష్ట్రపతి మరియు మొరొక్కో ప్రధాన మంత్రి కలిసి సంయుక్తంగా ఇండియా-మొరొక్కో చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రి ని ప్రారంభిస్తారు మరియు అక్కడ నివసిస్తున్న భారత నాగరికులు వారితో ముఖాముఖీ జరుపుతారు. తన పర్యటనలో, ఉప రాష్ట్రపతి పేరొందిన మేధావులతో మరియు మొరొక్కో యొక్క ఇమాములతో సమావేశమవుతారు మరియు రబత్ లోని మహమ్మద్ V విశ్వవిద్యాలయములో ప్రసంగిస్తారు.

న్యూ ఢిల్లీ
మే 26, 2016